# ఎడపల్లి మండలంలో కురిసిన అకాల వర్షం



ఎడపల్లి మార్చి 16 వార్త నిర్భయం :ఎడపల్లి మండలంలో అకాల వర్షం కురిసింది. పొద్దున నుండి ఎండగా ఉన్న వాతావరణం సాయంత్రం ఒకసారిగా మారిపోయింది. ఆకాశం లో దట్టమైన మేఘాలు అలుముకున్నాయి. సాయంత్రం 6 గంటలకు ఒక్క సారిగా చిరు జల్లు కురిసింది. బంగాళా ఖాతం లో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఇదివరకే స్పష్టం చేసింది. కాగా వర్షం మూలంగా ద్విచక్ర వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

# గ్యాస్ బుక్ చేసి 6 రోజులు గడిచినా డెలివరీ లేదు వినియోగదారుల ఆవేదన

బోధన్ మార్చ్ 16 వార్త నిర్భయం :బోధన్ పట్టణంలోని గోశాల ప్రాంతంలో ఉన్న దీక్షిత్ గ్యాస్ ఏజెన్సీపై వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ నెల 10వ తేదీన గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు ఓటీపీ వచ్చినప్పటికీ ఇప్పటివరకు సిలిండర్ డోర్ డెలివరీ చేయలేదని వారు ఆరోపిస్తున్నారు.ఇప్పటికే 6 రోజులు గడిచినా గ్యాస్ అందకపోవడంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు.ఇంత జరుగుతున్నప్పటికీ ఏజెన్సీ నిర్వాహకుడు మాత్రం సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరికీ గ్యాస్ డోర్ డెలివరీ చేస్తున్నామని ప్రచారం చేస్తున్నారని వినియోగదారులు చెబుతున్నారు.ఇది వాస్తవానికి విరుద్ధమని, తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.గ్యాస్ లేక గృహిణులు మరియు కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని, వినియోగదారులకు ఇబ్బందులు కలిగిస్తున్న ఇటువంటి ఏజెన్సీలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా చర్యలు పోలీస్ కమిషనర్-- పి.సాయి చైతన్య



నిజామాబాద్, మార్చి 16 వార్త నిర్భయం :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదివారం రోజున కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్‌లలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ల పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు కార్యాలయ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.కార్యక్రమంలో సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు, సర్కిల్ కార్యాలయ సిబ్బంది, ఏసీపీ కార్యాలయ సిబ్బంది పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.పోలీస్ శాఖ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.


# వేసవి భద్రతమీ ఆరోగ్యం మీ చేతుల్లో... గంట సోమన్న,సీనియర్ జర్నలిస్ట్..

వా హైదరాబాద్ మార్చి 16



(వార్త నిర్భయం) వేసవిలో భానుడి భగభగల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మార్చి నుంచి మే వరకు వేసవి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో భానుడి ప్రతాపం రోజురోజుకీ పెరుగుతుంది .ఈ సంవత్సరం కూడా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్‌లో గత రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 38 డిగ్రీలు చేరుకోగా,ఏప్రిల్,మే లో 42-45 డిగ్రీల వరకు పెరగవచ్చని నిపుణులు చెబుతున్నారు. కాగా,ఈ వేడిని తట్టుకోలేక ప్రజలు హీట్ స్ట్రోక్,డీహైడ్రేషన్ వంటి సమస్యలతో బాధపడే ప్రమాదం ఎక్కువగా ఉంది.వేడి తీవ్రతకు కారణాలువాతావరణ మార్పుల వల్ల భూమి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.గత సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది వేసవి మరింత తీవ్రంగా ఉండొచ్చని భారత వాతావరణ శాఖ (ఐఎండి) అంచనా వేసింది. హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్,కరీంనగర్ వంటి జిల్లాల్లో రెడ్ అలర్ట్ హెచ్చరికలు ఇవ్వబడ్డాయి.ప్రత్యేకంగా పిల్లలు,వృద్ధులు,గర్భిణీలు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.ప్రజలు తప్పనిసరి నిపుణుల సలహాలు పాటిస్తూ నీరు తాగడం మరచిపోవద్దు.రోజుకు కనీసం 4-5 లీటర్ల నీరు తప్పనిసరిగా తాగాలి.ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్ (ఓఆర్ఎస్) పాకెట్లు ఉపయోగించండి.మధ్యాహ్నం 10 గంటల నుంచి 4 గంటల వరకు అత్యవసరం అయితే తప్పా బయటకు రావద్దు. అత్యవసరం అయితే మాత్రమే బయలుదేరండి.గొడుగు,టోపీ, సన్ గ్లాసెస్ తప్పనిసరి,తేలిక దుస్తులు,తెల్లటి,లూజ్ కాటన్ బట్టలు ధరించండి.డార్క్ కలర్ దుస్తులు వేడిని ఆకర్షిస్తాయి. ఆహారం విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలి.హెవీ ఫుడ్ మానండి,పండ్లు, కూరగాయలు,జ్యూస్‌లు, ఎక్కువగా తీసుకోండి. వాహనాల్లో ప్రయాణం చేసేటప్పుడు కార్లలో చిన్న పిల్లలను ఒంటరిగా వదలకండి. ఎయిర్ కండిషనర్‌ను సరైన స్థాయిలో ఉపయోగించండి. "వేడి వల్ల మూర్ఛ,వాంతులు, తలనొప్పి వచ్చినప్పుడు వెంటనే వైద్య సహాయం తీసుకోండి.హీట్ స్ట్రోక్ ప్రాణాంతకం కావచ్చు"అని జనరల్ ఫిజిషియన్ డాక్టర్లు సూచిస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం కూడా అన్ని జిల్లాల్లో హీట్ వేవ్ సెంటర్లు,ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసింది. ప్రభుత్వ చర్యలు జల వ్యవసాయ శాఖ,ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో నీటి ట్యాంకర్లు, స్కూల్‌ల్లో ప్రత్యేక తాగునీరు సరఫరా చేస్తోంది.పని చేసే కార్మికులకు షెడ్యూల్ మార్చి,విశ్రాంతి సమయాలు పెంచాలని ఆదేశాలు ఇచ్చింది. వేసవి భానుడి ప్రతాపం మన అప్రమత్తతపైనే ఆధారపడి ఉంటుంది.చిన్న చిన్న జాగ్రత్తలతో మనం ఈ వేడిని ఎదుర్కోవచ్చు.కుటుంబ సభ్యులందరూ ఒకరినొకరు చూసుకోండి.ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా 108 అంబులెన్స్ సేవలను సంప్రదించండి.

# ఎల్బీనగర్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు పాల్గొన్న నన్నపునేని నరేందర్



వరంగల్. ప్రతినిధి మర్చి 16: (వార్త నిర్భయం) వరంగల్ ఎల్బీనగర్‌లోని క్రిస్టల్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ మరియు వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజక వర్గానికి చెందిన మైనారిటీ మత పెద్దలు, 24 డివిజన్ల నుండి వచ్చిన మైనారిటీ సోదరులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో జరుపుకునే ఇఫ్తార్ విందులో అందరూ కలిసి ఉపవాస విరమణ చేసి ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూని ,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ నాయకత్వంలో గత



పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధితో పాటు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి విశేషంగా కృషి చేసిందని అన్నారు.మైనార్టీ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజానికి ఉపయోగపడేలా దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక సంఖ్యలో మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వం .కేసీఆర్ గారి దూరదృష్టి, అద్భుతమైన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగిందని నరేందర్



పేర్కొన్నారు.గడచిన పదేళ్లలో ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో గొప్ప పథకాలను అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు.అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ ప్రజల పక్షానే నిలబడుతుం దని, ఏ వర్గానికి కష్టం వచ్చినా అండగా నిలుస్తుందని, ప్రజల సంక్షేమమే తమ పార్టీ ఏకైక లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# రంజాన్ సందర్భంగా దుస్తుల పంపిణీ కార్యక్రమం



వరంగల్. ప్రతినిధి మర్చి 16.వార్త నిర్భయం ::పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని వరంగల్ నగరంలోని ఎల్‌బీనగర్ ప్రాంతంలో దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఎంఎస్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదర సోదరీమణులకు చీరలు మరియు దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రేమ,శాంతి,సేవా భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి జీవించాలని,అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం ప్రతి



ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కందిమల్ల మహేష్,స్థానిక నాయకులు,ముస్లిం మత పెద్దలు, ప్రాంతీయ ప్రజలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాబాలు కవరింగ్ సెంటర్లా?

**సాలూర సరిహద్దులో ఇసుక మాఫియా పై అనుమానాలు**

**చీకటిలో చెలరేగుతున్న ఇసుక దందా**

**సాలూర సరిహద్దులో మాఫియా కదలికలపై ప్రజల ఆరోపణలు**

బోధన్ మార్చ్ 16 వార్త నిర్భయం :

తెలంగాణమహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన సాలూర మండలం మీదుగా అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని స్థానిక ప్రజలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. సాలూర సరిహద్దు ప్రాంతాల నుంచి బోధన్, నిజామాబాద్ ప్రాంతాలకు రాత్రి వేళల్లో భారీగా ఇసుక తరలింపులు జరుగుతున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు.స్థానికుల సమాచారం ప్రకారం బొలెరో వాహనాలు, ట్రాక్టర్లు, ఆటోలను ఉపయోగించి రాత్రి 7 గంటల నుంచి అర్ధరాత్రి 2గం.గంటల వరకు విచ్చలవిడిగా ఇసుక రవాణా జరుగుతోందని ఆరోపిస్తున్నారు.మహారాష్ట్రలోని ఇసుక క్వారీ నుంచి గత నెల రోజులుగా ఇసుక రవాణా జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే లీగల్ విధానంలో వెహిబిల్ తీసుకుని ఇసుక తరలిస్తే ఆశించినంత లాభాలు రావడం లేదనే కారణంతో కొందరు మాఫియా దళాలు అక్రమ



మార్గాలను ఆశ్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమంగా తరలిస్తున్న ఇసుక వాహనాలను సాలూరబోధన్ ప్రాంతాల్లో ఉన్న కొన్ని ధాబాల్లో నిలిపి కవరింగ్ చేస్తున్నారనే ఆరోపణలు కూడా సర్వత్రా వినిపిస్తున్నాయి.ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, మహారాష్ట్రకు చెందిన ఒక వ్యక్తి గతంలో పేకాట క్లబ్బులు నిర్వహించినట్లు చెప్పబడుతున్న క్లబ్ యజమాని ఈ అక్రమ ఇసుక రవాణాకు మద్దతు ఇస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. "మాకు ఎవరూ ఏమీ చేయలేరు" అన్న ధీమాతో మాఫియా వ్యవహరిస్తోందని ప్రజలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సాలూర మండలం మీదుగా నిజంగా రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందా లేదా అన్న విషయాన్ని సంబంధిత శాఖల అధికారులు దర్యాప్తు చేసి సత్యాసత్యాలను నిర్ధారించాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమాలు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రంజాన్ సందర్భంగా చీరల పంపిణీ కార్యక్రమం



వరంగల్ ప్రతినిధి మర్చి 16 వార్త నిర్భయం న్యూస్: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఖీలా వరంగల్ ఈద్గా ప్రాంగణంలో తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఎం.ఎ. జబ్బార్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దర్గా హజ్రత్ సయ్యద్ మాషూక్ రబ్బానీ పీఠాధిపతి సయ్యద్ ఉబైద్ బాబా ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదర సోదరీమణులకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రేమ, శాంతి, సేవాభావానికి ప్రతీక అని



పేర్కొన్నారు.సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి జీవించాలని,అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గత 18 సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో చెస్తుంమని ముందు ముందు కూడా ఆ అల్లా కుకృపతో ఇంకా బాగా నిర్వహింతమాని అన్నారు.ఈ కార్యక్రమంలో మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్,ఎస్ఐ శ్రావణ్ కుమార్,డాక్టర్ రాజగోపాల్, హసన్ అలీ బెగ్,చాంద్ పాషా, మహమ్మద్ మ్యాషూక్,స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, ప్రాంతీయ ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణం కొరకు 30, వేలు ఆర్థిక సహాయం: మందడి సరోజ్ రెడ్డి.



చిన్న చింతకుంట మార్చి 16 ( వార్త నిర్భయం); చిన్నచింతకుంట మండలం చిన్నవడ్డేమాన్ గ్రామానికి చెందిన వడ్డే గట్టన్న ఇల్లు గత కొన్ని రోజుల క్రితం కూలిపోయిందని తెలియడంతో ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక ఇబ్బందులలో ఉన్న గట్టన్నకు ఇంటి నిర్మాణం కొరకై 30,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన హైకోర్టు అడ్వకేట్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి సరోజ్ రెడ్డి.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ భర్త రాము, చిన్న సాయిలు, సంతోష్ రెడ్డి, మహమూద్, వడ్డే మహేందర్, కురుమూర్తి పాల్గొన్నారు.

